క్లుప్తంగా

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



తోట్లవల్లూరు: పేద విద్యార్థులకు బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు అండగా నిలిచింది. మండలంలోని గరికపర్రుకు చెందిన పేద విద్యార్థిని బోలెం లోహిత ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫీజు రూ.15 వేలు, కుమ్మమూరుకు చెందిన మండపాక కీర్తి డిగ్రీ ద్వితీయ సంవత్సరం ఫీజు రూ.22 వేలను బీవీఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత బొమ్మారెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బీవీఆర్ యూత్ అధ్యక్షుడు మరీదు శ్యామ్ సోమవారం అందజేశారు. తమ పిల్లల చదువులకు కొండంత అండగా నిలిచిన దాత బొమ్మారెడ్డి వెంకటరెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. బీవీఆర్ యూత్ కార్యదర్శి సుబ్బారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

డయేరియా ప్రబలకుండా చర్యలు

పమిడిముక్కల: గ్రామాల్లో డయేరియా ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని కపిలేశ్వరపురం పీహెచ్‌సీ వైద్యులు మమత పేర్కొన్నారు. తాడంకి అంగనవాడీ కేంద్రంలో డయేరియా నివారణపై జరిగిన అవగాహన సదస్సులో సోమవారం ఆమె మాట్లాడారు. నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని తెలిపారు. మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం తయారీని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకుడు యేనుగ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

సకాలంలో విధులకు హాజరుకావడంలేదని ఫిర్యాదు

మండవల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు సోమవారం తహసీల్దార్ సుభానికి వినతి పత్రం అందజేశారు. గ్రామ సచివాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు గ్రామాల్లో నివాసం ఉండడం లేదని, దూర ప్రాంతాల నుంచి వస్తుండటంతో సకాలంలో విధులకు హాజరు కాలేకపోతున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతుకు సత్కారం



గుడివాడ టౌన్: ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రైతును సత్కరించారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో శ్రీకృష్ణ ఎంటర్ ప్రైజెస్ కార్యాలయంలో పెద పారుపూడి మండలం వింజరంపాడుకు చెందిన రైతు కొమ్మి పిచ్చేశ్వరరావును ఎంటర్ ప్రైజెస్ యజమాని పల్లపోతు వెంకటనాగ బాబు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా సాగుచేస్తూ ప్రపంచానికి అన్నదాతగా నిలిచిన రైతును సత్కరించడం గొప్పగా భావించాలన్నారు. యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్, సయ్యద్ గఫార్, నేలపాటి శామ్యూల్, కంతేటి హరిబాబు, ఎం.సత్యం, పుట్టి నాగరాజు పాల్గొన్నారు.

4న నిర్వహించే బంద్‌ను జయప్రదం చేయండి

గుడివాడ టౌన్: నీట్ నెట్ పరీక్షల పేపర్ లీకేజీను నిరసిస్తూ భారత్ విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. సమరం పిలుపునిచ్చారు. దేశ గౌరవ ప్రతిష్టలకు నిదర్శనమైన నీట్ పరీక్షల్లో చరిత్రలో ఏనాడూ లేనివిధంగా అవకతవకలు జరగడం శోచనీయం అన్నారు. ఈ పరీక్షలు నిర్వహించే ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని బాధిత విద్యార్థులు విద్యాశాఖా మంత్రికి విన్నవించుకున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎన్‌టీఏను రద్దు చేయాలన్నారు. నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చూపాలని కోరుతూ చేపట్టిన ఈ సమ్మెను ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.

బాధ్యతలు చేపట్టిన గ్రేడ్-5 కార్యదర్శులు

మొవ్వ: గ్రేడ్-8 కార్యదర్శులను మండలంలోని మైనర్ పంచాయతీల (నాన్-నోటిఫైడ్)కు బదిలీ చేయటంతో మండల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఆరుగురు గ్రేడ్-5లు ఈఓలుగా బాధ్యతలు తీసుకున్నారు. వీరికి ఉత్తర్వులను మండల అభివృద్ధి అధికారి జి.చంద్రశేఖర్ సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో అందచేశారు. కూచిపూడి సచివాలయ గ్రేడ్-5 కే వీరాంజనేయులు బార్లపూడి ఈఓగా, పెదపూడి గ్రేడ్-5 ఎల్‌వీవీ నాగకళావతి యద్దనపూడి ఈఓగా, మంత్రిపాలెం గ్రేడ్-5 చప్పిడి లక్ష్మణ బాబు పాలంకిపాడు ఈఓగా, అయ్యంకి గ్రేడ్-5 ఎంపీ షకీరా చినముత్తేవి ఈఓగా, నిడుమోలు గ్రేడ్-5 పి.నాగశ్రీనివాసరావు పద్దారాయుడుతోట ఈఓగా, పెడసనగల్లు గ్రేడ్-5 పి.తేజశ్రీ కొండవరం ఈఓగా బాధ్యతలు తీసుకున్నారు.

ప్రతిఒక్కరూ వైద్యులను గౌరవించాలి

పామర్రు: వైద్యులను ప్రతిఒక్కరూ గౌరవించాలని పద్మశ్రీ ఘంటసాల–బాలు స్మారక సంగీత కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకటమురళీకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా స్థానికంగా ఉన్న వైద్య ప్రముఖులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈస సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప డాక్టర్‌గా పేరొందిన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రి డాక్టరు బీదర్ చంద్రరాయ్ జ్ఞాపకార్థం మన దేశంలో డాక్టర్స్ డేను ప్రతి ఏటా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులైన శివయ్య, రొంపిచర్ల భార్గవి, రొంపిచర్ల కాశీ విశాలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో నందిపాటి హేమంత్‌రెడ్డి, కె.సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

పామర్రు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు బీవీ అప్పారావు, చిత్త జల్లు ధర్మవీర్, ఆర్ భార్గవి, జీ విక్టర్‌పాల్‌ను సన్మానంచారు. క్లబ్ అధ్యక్షుడు మావులూరి వీర వెంకయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

స్థానిక ఎస్–2 హాస్పిటల్ అధినేత డాక్టర్ సింగం శివయ్యను వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్ సభ్యులు సన్మానం చేశారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఘంటసాల తివిక్రమసాయిరాం తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: డాక్టర్స్ డేను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, డాక్టర్ అనూష, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శ్రీకృష్ణ యాదవ్ తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రావులకొల్లు మల్లేశ్వరరావు, డి. వెంకట కృష్ణారావు, పి. సోమశేఖర్, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పామర్రులో ప్రముఖ వైద్యురాలు భార్గవిని సన్మానిస్తున్న కళా పీఠం సభ్యులు

● కొనకళ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ వై. హర్ష, డాక్టర్ కొల్లి చందనను సత్కరించారు. ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య, ఆర్యవైశ్య ప్రముఖులు పోకూరి రామ్మోహనరావు, సామి రామ్మోహనరావు, దుద్దు చిన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈవీఆర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ రఘువర్మ, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ అనూష, డాక్టర్ అమృత లను ఘనంగా సత్కరించారు. సంస్థ ప్రెసిడెంట్ ఎ. గోపిరెడ్డి, సెక్రటరి ఎస్. పద్మజ, కోశాధికారి జి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.



గుడివాడలో డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్‌కు సత్కారం



మొవ్వలో డాక్టర్‌ను సత్కరిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

మొవ్వలో..

మొవ్వ: డాక్టర్స్ డే ను పురస్కరించుకుని సోమవారం మొవ్వ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేదరాజీను వాసవీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ఎండూరి జగన్మోహన్‌రావు, నందిపాటి రమేష్, కంతేటి హేమ నవీన్, బెజవాడ శివ, ఎండూరి సతీష్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

గుడివాడ టౌన్: పురపాలక సంఘ పాఠశాల్లో చదివి ఉన్నత స్థాయికి చేరి తాను విద్యనభ్యసించిన పురపాలక సంఘ పాఠశాలలకు చెందిన ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఐఎంఏ హాల్లో బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో సోమవారం ఆయన మాట్లాడారు. గుడివాడ పురపాలక సంఘ పాఠశాలల్లో విద్యనభ్యసించి మద్రాసు హైకోర్టు నాయమూర్తి బట్టు దేవానంద్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు లక్షలాది రూపాయల నగదు పురస్కారం అందించి వారిని ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 25 వేలు, రెండో స్థానం సాధించిన విద్యార్థికి రూ. 15 వేలు, మూడో స్థానం సాధించిన విద్యార్థికి రూ. 10 వేలు, 500 మార్కులు పైబడి సాధించిన 20 మంది విద్యార్థులకు రూ. 5 వేలు చొప్పున రూ. లక్ష, మొత్తం రూ. 1.5 లక్షలు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల హెచ్ఎంలను సత్కరించారు. కార్యక్రమంలో డీవైఈఓ పద్మరాణి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ట్రస్ట్ చైర్మన్ బట్టు పద్మకుమారి, సభ్యులు బట్టు ప్రసన్నకుమారి, బట్టు ప్రశాంతి, బట్టు విజయలక్ష్మి, గుత్తికొండ శ్రీరాజబాబు, గంటా రమేష్ మనోహర్, పీవీ సత్యన్నారాయణ, జక్కుల విజయశేఖర్ పాల్గొన్నారు.



పురస్కారాలు పొందిన విద్యార్థులతో జస్టిస్ దేవానంద్, ఎమ్మెల్యే రాము

తాగునీటి సరఫరాలో మార్పులు

గుడివాడ టౌన్: పట్టణానికి తాగునీరు సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీటి మట్టాలు తగ్గిన కారణంగా నీటి సరఫరాలో మార్పులు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.బాల సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి నీటి సరఫరా రోజు మార్చి రోజు అంటే రెండు రోజులకోసారి నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

‘స్టాప్ డయేరియా’ను విజయవంతం చేయండి

కైకలూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కైకలూరు ఎంపీడీఓ ఎన్ఎన్ ఉమా మహేశ్వరరావు కోరారు. శీతనపల్లి, కొల్లేటికోట పీహెచ్‌సీల ఆధ్వర్యంలో జూలై ఒకటి నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జరగనున్న స్టాప్ డయేరియా నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో సీహెచ్‌వోస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలో గుర్తించిన వాంతులు, విరేచనాలు, జ్వరాల కేసులకు తగిన చికిత్స అందించాలన్నారు. శీతనపల్లి డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామంలో ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ఇళ్లకు వెళ్లి వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించాలన్నారు. అనంతరం డయేరియా నివారణ అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ డి.రామారావు, సీడీపీఓ వి.దీప్తి, వైద్యులు అనుపమా, ఎల్.కిరణ్‌కుమార్, డెప్యూటీ తహసీల్దారు కిరణ్ పాల్గొన్నారు.



కైకలూరు ఎంపీడీఓ కార్యాలయంలో స్టాప్ డయేరియాపై అవగాహన

కలిదిండిలో..

కలిదిండి పీహెచ్‌సీ సెంటర్‌లో డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో డయేరియా నివారణ అవగాహన ర్యాలీ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో సమీక్ష చేశారు. రెండు నెలలు డయేరియా నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు సుమన్ పంచాయతీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంతో అస్తవ్యస్తం



మండవల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి చేరిన వర్షం నీరు



మండవల్లి స్టేషన్‌రోడ్‌లో పడిపోయిన చెట్టు

మండవల్లి: మండవల్లిలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి అంతా అస్తవ్యస్తంగా మారింది. స్థానిక ప్రాథమిక పాఠశాల–1లో వర్షం నీరు పాఠశాల ఆవరణలోకి చేరింది. పాఠశాల ఎదురుగా నేషనల్ హైవే వెంబడి వర్షం నీరు చేరడంతో విద్యార్థులకు పాఠశాలలకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందికరంగా మారింది. స్థానిక స్టేషన్ రోడ్‌లో గాలివానకు చెట్లు కూలి నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి.

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేయడమే లక్ష్యం

పామర్రు: అర్హులందరికీ సామాజిక పింఛన్ల పంపిణీ చేయడమే లక్ష్యంగా పని చేస్తామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పామర్రులోని పలు ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, నాయకులు కె.ప్రవీణ్‌చంద్ర, వల్లూరిపల్లి గణేష్, పొరిపిరెడ్డి శ్రీహరి, పామర్తి విజయ్‌శేఖర్, సుబ్రమణ్యం, వీరంకి వెంకటేశ్వరరావు, ఈడే నాని,ఎండీ ఇస్మాయిల్, శ్రీను, వీరాంజనేయులు, చాట్ల రమేష్ పాల్గొన్నారు. జురువరంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జన్ను నాగమురళీ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శోభన్‌బాబు, గంటలయ్య గ్రామంలోని పింఛన్లు పంపిణీ చేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

పామర్రు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడంలో సీఎం చంద్రబాబు కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, నాయకులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: సామాజిక పింఛన్‌లు పేదలకు అండగా ఉన్నాయని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తెలిపారు. మండలంలోని 25 గ్రామాల్లో సోమవారం ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. వీరంకిలాకులో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముళ్లపూడి సునీత, ఎంపీడీఓ షేక్ మహబూబ్ సుభానీ, కార్యదర్శి సుధాకర్, టీడీపీ నాయకుడు నాదెళ్ల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మండలంలోని యాకమూరు, తోట్లవల్లూరు గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో కూడిన చిత్రపటానికి కుమార్‌రాజా స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్, ఎంపీడీఓ సత్యనారాయణ, తహసీల్దార్ కుసుమకుమారి, జనసేన మండల అధ్యక్షుడు కృష్ణసుమన్ కులు పాల్గొన్నారు.



పామర్రులో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా



గుడివాడలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాము

హామీ నిలబెట్టుకున్నాం

గుడివాడ టౌన్: ఎన్నికల్లో లబ్ధిదారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని 27, 29 వార్డుల్లో పెంచిన పెన్షన్‌ల పంపిణీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఒకే రోజు 99 శాతం పెన్షన్లు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

లోకుమూడిలో..

మండవల్లి: లోకుమూడిలో సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు. ఏఈ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటరత్నం, బూత్ ఇన్‌చార్జిలు విజయ్‌కుమార్, బాషా, బీజేపీ నాయకుడు ఏసుబాబు, నాగసాయి, మోహన్ పాల్గొన్నారు.



కైకలూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కైకలూరులో..

కైకలూరు: నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ సిబ్బందితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా 9,073 మందికి రూ.6.13 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, తొలిరోజు 90 శాతం వరకు పంపిణీ చేసినట్లు మండల పరిషత్ కార్యాలయా వర్గాలు తెలిపాయి.

పరిశోధన సహాయకుడి ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

కైకలూరు: కేంద్ర ప్రభుత్వ రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రుసా) నిధులతో చేపలపై పరిశోధన నిమిత్తం సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కై కలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ జంతుశాస్త్ర అధ్యాపకులు, ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ మేకల విజయకుమార్ సోమవారం తెలిపారు. ఏలూరు పరిసర ప్రాంతాల్లో డిసెంబరు 2020లో అకస్మాత్తుగా వందలాది ప్రజలు ఒక అంతుచిక్కని వ్యాధికి గురయ్యారని పేర్కొన్నారు. ఆ సమయంలో చేపల వినియోగంలో భారీ ఖనిజ అహార అవశేషాలు ఉన్నట్లు గుర్తించి నివేదించగా, పూర్తి పరిశోధనకు అవకాశం కల్పించారని తెలిపారు. పరిశోధన నిమిత్తం సహాయకుడిగా పని చేయడానికి ఒకరు అవసరమవుతారని పేర్కొన్నారు. ఎంఎస్సీ జువాలజీ లేదా ఆక్వాకల్చర్, ఫిషరీస్‌లో కనీసం 55 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాలు పనిచేయాల్సి ఉంటుందన్నారు. నెలకు గౌరవవేతనం కింద రూ.12,000 అందిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వారం రోజుల్లోపు కైకలూరు కాలేజీలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. వివరాలకు లెక్చరర్ విజయకుమార్‌ను 94900 86886లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన

కైకలూరు: సవరించిన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రూరల్ ఎస్సై టి.రామకృష్ణ పేర్కొన్నారు. పల్లెవాడ, ఆలపాడు గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై సోమవారం అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ 1860 నుంచి దేశంలో అమల్లో ఉన్న చట్టాలకు బదులు కొత్త చట్టాలు ఈ నెల ఒకటో తేదీ నుంచి వచ్చాయన్నారు. 1860లో భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)కి బదులుగా భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్), 1872 నాటి సాక్ష్యాధారాల చట్టం (ఐఈఏ)కి బదులు భారతీయ సాక్ష్య అధినియమ్ (బీఎస్ఏ), 1973 నాటి భారత నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీఎస్) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్) అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాల ద్వారా ఏడేళ్ల అంతకుమించి శిక్షలు పడే నేరాలకు సంబంధించి ఫోరెన్సిక్ నిపుణులు నేర స్థలంలో సాక్ష్యాధారాలు సేకరిస్తారని తెలిపారు. అదేవిధంగా జీరో ఎఫ్ఐఆర్‌ను ఏ పోలీసుస్టేషన్ లోనైనా నమోదు చేసుకునే వీలుందన్నారు. నేరాల దర్యాప్తులో విచారణకు డిజిటల్ పద్ధతులు, ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను అనుమతిస్తారని తెలిపారు. బాధితులతో పాటు నిందితులకు ఉచితంగా ఎఫ్ఐఆర్ కాపీలను అందించే వెసులుబాటు ఉందన్నారు.

వర్షాలతో పంటలు కళకళ



తోట్లవల్లూరులో ఏపుగా ఎదుగుతున్న చెరకు

తోట్లవల్లూరు మండలంలో కురుస్తున్న వర్షాలతో పంటలు కళకళలాడుతున్నాయి. మండల వ్యాప్తంగా మెట్ట మాగాణి, లంక భూములలో చెరకు, అరటి, కంద, పసుపు, తమల పాకు, కూరగాయ పంటలను రైతులు విస్తృతంగా సాగు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఆయా పంటలు ఏపుగా ఎదిగి పచ్చగా కళకళలాడుతున్నాయి. వర్షాల కారణంగా నీటి కొరత తీరుతుండటంతో రైతులు ఎరువులు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఖరీఫ్ సాగులో భాగంగా మాగాణి భూముల్లో ఏర్పాటైన వరి నారుమడులు కూడా వర్షాల కారణంగా ఏపుగా ఎదుగుతూ పచ్చగా కళకళలాడుతున్నాయి.



పచ్చగా కళకళలాడుతున్న వరి నారుమడి

– తోట్లవల్లూరు

జగనన్నకు తోడుగా నిలుద్దాం

కైకలూరు: సంక్షేమ సారథిగా ప్రజల మన్ననలు పొందిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. సోమవారం ఏలూరురోడ్ పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గం నాలుగు మండలలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో సోమవారం ఆయన సమీక్షించారు. డీఎన్నార్ మాట్లాడుతూ ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. రానున్న రోజుల్లో మండలాల వారీగా క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటిస్తామని తెలిపారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్

మస్తాన్‌రావు లేని లోటు తీరనిది

పామర్రు: వైఎస్సార్‌సీపీ నాయకుడు, చాట్లవానిపురం గ్రామ పెద్ద చాట్ల మస్తాన్‌రావు (70) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. మృతుడి భౌతిక కాయాన్ని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి తదితర నాయకులతో కలిసి సందర్శించారు. ఆయన మృతదేహానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, నాయకులు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

గుడివాడ టౌన్: స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని జీవీ పూర్ణచంద్రరావు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కౌన్సిల్ సభ్యులు జి.బాబూ శ్రీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు టీఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ స్థానిక ఏఎన్నార్ కళాశాల విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో మొత్తం 46 మంది నుంచి రక్తం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా కార్యదర్శి భవిరి శంకర్‌నాథ్, క్లబ్ కార్యదర్శి జి. కిరణ్‌బాబు, కోశాధికారి ఎస్.ప్రసాదు, ఉపాధ్యక్షుడు వై. సుహాస్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం



కైకలూరు: స్థానిక భవానమ్మ చెరువు సమీప అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయ నిర్వాహకుడు, గురుస్వామి గోపిస్వామి పర్యవేక్షణలో లక్ష్మీగణపతి హోమం, గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో గోపి స్వామి, యాదాల చిన వెంకటనారాయణరెడ్డి, కొమ్మాలపాటి వేణుగోపాలరావు దంపతులు పాల్గొన్నారు. అర్చకులు శ్రీనివాస్, చావలి గోపాలకృష్ణమూర్తి పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కైకలూరుకు చెందిన పునుకొల్లు వెంకటరమణ కుమార్తె హర్షిణి పేరున భక్తులకు అన్నదానం చేశారు.

ఉపాధ్యాయ బకాయిలను వెంటనే చెల్లించాలి

కైకలూరు: సీపీఎస్‌కి చెందిన డీఏ, పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు బొర్రా శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ సమావేశం స్థానిక ఓరియంటల్ స్కూల్లో ఆయన అధ్యక్షతన సోమవారం జరిగింది. శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం త్వరితగతిన విద్యారంగ సమస్యలపై స్పందించాలన్నారు.